మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :276 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 07-03-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుతో మారిన తెలంగాణ రాజకీయ సమీకరణాలు!



తెలంగాణలో కాషాయ జెండా రెపరపలాడింది. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో రెండు కైవసం చేసుకుని కమలనాథులు సత్తా చాటారు. శాసన మండలిలో బలం పెంచుకోవడంతోపాటు రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలను మార్చేసింది భారతీయ జనతా పార్టీ విజయం. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రెట్టింపు ఓటింగ్ శాతంతో 8 ఎంపీ స్థానాలను బీజేపీ దక్కించుకుంది.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాషాయ పార్టీకి 8 ఎమ్మెల్యేలు, 8 ఎంపీలు, ఇద్దరు రాజ్యసభ సభ్యులు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారు. ఎంపీల్లో ఇద్దరు కేంద్రమంత్రులుగా సేవలు అందిస్తున్నారు. రాష్ట్రంలో ఇంతకు ముందు ఈ తరహాలో అటు పార్లమెంట్, ఇటు అసెంబ్లీలో బీజేపీ సంఖ్యాబలం లేదు. 2023 ఎన్నికల్లో అనుకున్న ఫలితాలు సాధించలేకపోయినా.. ఆ తర్వాతి పరిణామాలను ఒక్కొక్కటిగా తమకు అనుకూలంగా మలుచుకుంటూ కమలదండు కదులుతోంది.

పార్లమెంటు ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ప్రతి అంశాన్ని అధికారపక్షంతో పోటీపడి తామే ఫ్రేమ్లో ఉండేలా బీజేపీ వ్యూహాలను రచిస్తోంది. మూసీ ప్రక్షాళన ఇష్యూ, గత బీఆర్ఎస్ పాలన అవినీతిపై చర్యలు తీసుకోవడం లేదంటూ ప్రస్తుత అధికార కాంగ్రెస్ పార్టీపై విమర్శలు, ఆరు గ్యారంటీ ల అమలుపై పోరాటం, రైతు సమస్యలపై ధర్నాలతో రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో తమ బలాన్ని పటిష్టం చేసుకుంటుంది. గత పదేళ్ల కేసీఆర్ పాలన ను ప్రజలు తిరస్కరిస్తే.. రేవంత్ పాలనపై 14 నెలలోనే అంత వ్యతిరేకత వచ్చిందని కాషాయ నేతలు జనంలోకి బలంగా తీసుకువెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. దాన్ని రుజువు చేయడానికి ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని మూడింట రెండు స్థానాల్లో 2లో



## ఎస్సీ వర్గీకరణ... గ్రీన్ సిగ్నల్

ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని, న్యాయపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ భేటీ కొనసాగుతోంది.

కాగా, మాల, మాదిగ, దక్కలి.. ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్ ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య కూడా అసమానతలు ఉన్నాయి. అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని ముందుకు వెళ్తున్నాయనీ, మిగతా వారు వెనుకబడే ఉంటున్నారనీ ఇతర కులాల వారు ఆరోపిస్తూ వస్తున్నారు. అందుకే ఎస్సీలకు ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్‌ను తిరిగి, కులాల మధ్య విభజించి పంచాలనే డిమాండ్ వినిపించింది. ప్రధానంగా రిజర్వేషన్ ఫలితాలు మాలలు వారు ఎక్కువ అనుభవించారు కాబట్టి, ఎస్సీ కులాలను వర్గీకరణ జరపాలంటూ మాదిగలు పోరాడారు. మందకృష్ణ మాదిగ తెలుగునాట ఆ పోరాటంలో ముందు ఉండి అందరిని నడిపించారు.

## మహిళా దినోత్సవం నాడు గుజరాత్‌కు ప్రధాని మోదీ..

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లోని నవ్‌సారీ జిల్లాలోని వంసి-బోర్సిలో 'లఖ్‌పతి దీదీ' కార్యక్రమానికి హాజరవుతారు. 'లఖ్‌పతి దీదీ' కార్యక్రమంలో 1.1 లక్షలకు పైగా మహిళలు పాల్గొంటారని అంచనా. దేశవ్యాప్తంగా కనీసం రెండు కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా మార్చే లక్ష్యంతో ప్రధానమంత్రి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడంలో సహాయపడటం ద్వారా వారిని సాధికారపరచడం 'లఖ్‌పతి దీదీ' పథకం తీసుకువచ్చింది మోదీ సర్కార్.ఈ కార్యక్రమం పోలీసింగ్ రంగంలో ఒక కొత్త మైలురాయిని సృష్టిస్తుంది. ఎందుకంటే శాంతిభద్రతల రక్షణతోపాటు అన్ని అంశాలను అలాగే కార్యక్రమ ఏర్పాట్లను మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 2,165 మంది మహిళా కానిస్టేబుళ్లు, 187 మంది మహిళా పిఐలు, 61 మంది మహిళా పిఎస్ఐలు, 19 మంది మహిళా డివైఎస్పిలు, 5 మంది మహిళా డిఎస్పిలు, ఒక మహిళా ఐజిపి, ఒక మహిళా ఎడిజిపి మొత్తం కార్యక్రమానికి బాధ్యత వహిస్తున్నారు. ఈ కార్యక్రమం నిర్వహణ సజావుగా జరిగేలా చూస్తారు. ఈ కార్యక్రమాన్ని కేవలం మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్నారు.ప్రతి సంవత్సరం, ప్రపంచం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటుంది. ఈ దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన మహిళలను గౌరవిస్తుంటారు. లింగ సమానత్వం గురించి అవగాహన పెంచుతుందీ ఆ కార్యక్రమం. మహిళా సాధికారత, న్యాయాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ విజయాలను కూడా జరుపుకుంటుంది. మహిళల హక్కుల కోసం విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వాతంత్ర్యం, భద్రతను ప్రోత్సహించే కార్యక్రమాల ద్వారా మహిళలను సాధికారపరచడంలో భారతదేశం గణనీయమైన పురోగతిని సాధించింది.మహిళా అభివృద్ధి అనే భావన నుండి మహిళా నేతృత్వంలోని అభివృద్ధి




వైపు కదులుతూ, కేంద్ర ప్రభుత్వం తన సామాజిక-ఆర్థిక పురోగతిలో మహిళలను కేంద్రంగా ఉంచింది. మార్చి 8వ తేదీ శనివారం, భారత ప్రభుత్వం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో 'మహిళా శక్తితో అభివృద్ధి చెందిన భారతదేశం' అనే థీమ్‌తో జాతీయ స్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది. మహిళా, శిశు అభివృద్ధి మంత్రి అన్నపూర్ణా దేవి, సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్, ఇతర సీనియర్ అధికారుల సమక్షంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. యునిసెఫ్, యుఎన్ ఉమెన్ వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, అలాగే సాయుధ దళాలు, పోలీసులు మరియు వివిధ కీలక రంగాలకు చెందిన మహిళలు కూడా పాల్గొంటారు. జాతి నిర్మాణంలో మహిళల సహకారాన్ని గౌరవించేందుకు ప్రచారం ప్రారంభించడం జరిగింది.

## జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీ..

సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుమారు అరగంటకు పైగా వీరి మధ్య పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీపై ప్రభుత్వ వర్గాలలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. జానారెడ్డిని ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా జానారెడ్డిని నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తానని జానారెడ్డి బుధవారం మీడియాతో తెలిపారు. దీంతో వీరి భేటీపై అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. జానారెడ్డి వ్యాఖ్యల వల్లే.. ముఖ్య సలహాదారు పదవి ఆఫర్ చేయడానికి సీఎం వెళ్లారంటూ చర్చించుకుంటున్నారు. త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందనే ఊహాగానాలతో ఈ భేటీ ప్రాధాన్యతతలను సంతరించుకుంది.



## వారికోసం కేసీఆర్ ఎదురుచూపులు..

ఏ పార్టీలో నుంచైనా ఒక నాయకుడు బయటకు వెళితే ఆ స్థానాన్ని భర్తీ చేయడానికి ఆ పార్టీ పెద్దలు తీవ్రంగా ప్రయత్నిస్తారు. ఛాలెంజ్‌గా తీసుకొని ఆ నియోజకవర్గంలో మరింత బలపడేందుకు జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ ఎందుకో ప్రతిపక్ష పార్టీ భారత రాష్ట్ర సమితిలో సీన్ రివర్స్‌లో కనిపిస్తోంది. ఎన్నికల తర్వాత ఆ పార్టీ నుంచి పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కండవా కప్పుకున్నారు. వారిని డిస్ క్వాలిఫై 2లో

## బేతుల్ బొగ్గు గనిలో కుప్పకూలిన స్లాబ్..

మధ్యప్రదేశ్‌లోని బేతుల్ జిల్లాలో గురువారం(మార్చి 6) సాయంత్రం పెను ప్రమాదం సంభవించింది. బొగ్గు గనిలో పైకప్పు కూలిపోయింది. దాని కింద పదుల సంఖ్యలో కార్మికులు చిక్కుకుపోయారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసులు, అధికారులు, రెస్క్యూ బృందం సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు ముగ్గురు కార్మికులను శిథిలాల నుండి బయటకు తీశారు. వారు మరణించినట్లు వైద్యుల బృందం ప్రకటించింది.బేతుల్ జిల్లాలోని సరణిలోని బాగ్డోనా-ఛతర్‌పూర్ గనిలో గురువారం సాయంత్రం ఈ ప్రమాదం 2లో

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుతో మారిన తెలంగాణ రాజకీయ సమీకరణాలు!

విజయబావుటా ఎగురవేసింది. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి వెళ్లి ప్రచారం చేసిన కాంగ్రెస్ ఓటమికి ప్రభుత్వ వ్యతిరేకత, బీజేపి పట్ల పెరుగుతున్న ఆదరణకు నిదర్శనం అని కేంద్రమంత్రి, బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ కిషన్ రెడ్డి అన్నారురాష్ట్రంలో రానున్న స్థానిక ఎన్నికలలో సత్తా చాటేందుకు ఈ విజయం బీజేపీకి చాలా పెద్ద అడ్వాంటేజ్ కానుందంటున్నారు కమలనాథులు. అధికార కాంగ్రెస్ పార్టీకి తామే ప్రత్యామ్నాయం అని బీజేపీ నేతలు పెద్దలు సభలో సంఖ్య బలం పెంచుకుని నిరూపించారు. మరో వైపు బీఆర్ఎస్‌ను కోలుకోకుండా చేసి, ఆ గ్యాప్‌లో బీజేపీ ఫిట్ అవ్వాలని చూస్తోంది. బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ అంతా కమలం వైపు టర్న్ అవడానికి ఇదొక చక్కటి అవకాశంగా భావిస్తోంది. బీఆర్ఎస్ చెబుతున్నట్లు పార్టీ మారిన ఎమ్మెల్యేల స్థానాల్లో ఉప ఎన్నికలు వచ్చినా అవి బీజేపీకే కలిసొచ్చే ఛాన్స్ ఉందని చర్చ నడుస్తోంది.

డబుల్ ఇంజిన్ సర్కార్ దిశగా తెలంగాణ ప్రజలను మైండ్ సెట్ చేయడంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సక్సెస్ అవుతున్నారు. ఉమ్మడి ఏడు జిల్లాల్లో జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు గెలించింది భారతీయ జనతా పార్టీ. ఉత్తర తెలంగాణలో పూర్తిగా తమ పట్టును నిలుపుకుంది. అదే ఊపుతో రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చిన మెజారిటీ అవకాశం తమకే ఉంటుందని కాషాయ నేతలు భావిస్తున్నారు. సామాజిక వర్గాల వారీగా కూడా పార్టీని బలోపేతం చేసేలా అగ్రనేతలు ఫోకస్ చేశారు. మంద కృష్ణ మాదిగ ద్వారా ఎస్సీ లకి చేరువైతే.. ఆర్ కృష్ణయ్య కి రాజ్యసభ ఇచ్చి బిసి వర్గాలను ప్రభావితం చేసేలా ప్రణాళికలు వేశారు.

మరోవైపు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలతో రాష్ట్రంలో అధికార కాంగ్రెస్‌ను అష్ట దిగ్బంధం చేయడమే లక్ష్యంగా కాషాయ నేతలు పని చేస్తున్నారు. శాసన సభలో 8 మంది ఎమ్మెల్యేలు, శాసన మండలిలో ముగ్గురు ఎమ్మెల్సీలతో బీజేపీ వాయిస్ మరింత పెరగనుంది. దీంతో బలంగా ప్రజల్లోకి వెళ్ళడానికి అవకాశం దక్కినట్లు అయింది. అటు కేంద్రంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తోపాటు మరో ఆరుగురు ఎంపీలు, లక్ష్మణ్, ఆర్ కృష్ణయ్య రాజ్యసభ సభ్యులతో పార్లమెంట్ తెలంగాణ బీజేపీ ప్రాతినిధ్యం కొనసాగనుంది. ఇక రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటితే.. నెక్స్ట్ స్టాప్ అసెంబ్లీ ఎన్నికలే అని, అక్కడ విజయఢంకా మోగించి అధికార పగ్గాలు చేపట్టాలని కాషాయ దండు భావిస్తోంది.

# వారికోసం కేసీఆర్ ఎదురుచూపులు..

చేయాలని సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడుతోంది బీఆర్ఎస్. కానీ ఆ నియోజకవర్గాల్లో ఇన్చార్జిలను మాత్రం ఇప్పటివరకు నియమించలేదు. పార్టీ మారని ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో చాలామంది అడుగుతున్నా అధినేత నుంచి ఆన్సర్ లేదు. కొంతమంది పార్టీ కోసం ఆ నియోజకవర్గాల్లో దూకుడుగా పనిచేస్తున్నా.. మళ్లీ అదే ఎమ్మెల్యే తిరిగి పార్టీలకు వస్తే మా పరిస్థితి ఏంటి అని దిగులుతో ఉన్నారు. ఇప్పటివరకు మొత్తం పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లా వెంకటరావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్ కుమార్, కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరికెపూడి గాంధీ.అయితే ఈ నియోజకవర్గాల్లో స్టేషన్ ఘనపురంలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య చాలా చురుగ్గా పని చేస్తున్నారు. స్టేషన్ ఘనపురంలో ఉప ఎన్నికలు రాబోతున్నాయని రాజయ్య గెలుస్తారని కేసీఆర్ సమావేశంలో కూడా చెప్పారు. కానీ నియోజకవర్గంలో అధికారికంగా ప్రకటించలేదు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి తనయుడు కార్తీక్ రెడ్డి నియోజకవర్గం మొత్తం గ్రిప్‌లోకి తీసుకున్నాడు. దూకుడుగా పార్టీని ముందుకు తీసుకెళుతున్న ఆయనే ఇన్చార్జ్ అని ప్రకటన మాత్రం లేదు. జగిత్యాలలో ఎమ్మెల్సీ కవిత తరచుగా పర్యటనలు చేస్తున్నారు. ఎమ్మెల్యే మారినా పార్టీ డ్యామేజ్ కాకుండా చూసుకుంటున్నారు. కానీ ప్రస్తుతానికి అక్కడ ఇన్చార్జ్ లేరు. నగరంలో ఉన్న పటాన్‌చేరు, శేర్‌లింగంపల్లి నియోజకవర్గాల్లో ఇన్చార్జ్‌గా బాధ్యతలు ఇవ్వండని కార్పొరేటర్లు, ఇంకొంతమంది నేతలు అడుగుతున్నా పార్టీ అధినేత మాత్రం స్పందించడం లేదు. ఇక మిగతా నియోజకవర్గాల్లోనూ కూడా పరిస్థితి అలాగే ఉంది. ఇందుకు కారణం పార్టీ మారిన ఎమ్మెల్యేలు తిరిగి వస్తారని పార్టీ పెద్దలు భావిస్తున్నారా? అందుకోసమే పదే పదే కాంగ్రెస్‌కు వెళ్లిన తమ ఎమ్మెల్యేలు సంతోషంగా లేరు. బీఆర్ఎస్ డోర్లు ఓపెన్ చేస్తే అందరూ మళ్లీ పార్టీలో చేరతారంటూ ప్రకటనలు చేస్తున్నారు. కొంతమంది పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని అక్కడక్కడ పార్టీ నేతలు స్టేట్మెంట్లు కూడా ఇస్తున్నారు. ఇన్చార్జ్‌లను నియమిస్తే ఇప్పుడున్న ఎమ్మెల్యేలు తిరిగి రావడానికి ఇబ్బందిగా మారుతుందని, పార్టీలోనే ఇంటర్నల్ ఫైట్ మొదలై అసలుకే మోసం వస్తుందని అందుకోసమే ఇన్చార్జ్‌లను నియమించడం లేదని పార్టీలో చర్చ జరుగుతుంది.

# హార్వెస్టర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 6)
నాగారం మండల హార్వెస్టర్ యూనియన్ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ అధ్యక్షులు నర్సింగ వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షులుగా కదారి సైదులు, కార్యదర్శిగా వడ్లకొండ అంజయ్య, కోశాధికారిగా మంగదుడ్ల దశరథ, ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ వివిధ గ్రామాల సభ్యుల సమక్షంలో కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# బేతుల్ బొగ్గు గనిలో కుప్పకూలిన స్లాబ్..

జరిగింది. గని పైకప్పు కూలిపోవడంతో ముగ్గురు కార్మికులు మరణించారు. సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ యోగేష్ పండగ్రే, జిల్లా కలెక్టర్ నరేంద్ర కుమార్ సూర్యవంశీ, పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) నిశ్చల్ ఝూరియా సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కలెక్టర్ సూర్యవంశీ సూచనల మేరకు, గనిలో పనిచేస్తున్న ఇతర కార్మికులను సురక్షితంగా తరలించడానికి వెంటనే సహాయక చర్య ప్రారంభించారు. అయితే, ముగ్గురు కార్మికుల మరణాన్ని ఎస్పీ నిశ్చల్ ఝూరియా ధృవీకరించారు. మిగిలిన వారి రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ ప్రమాదంలో షిఫ్ట్ ఇన్‌చార్జ్ గోవింద్ కొసారియా (37), ఓవర్‌మెన్ హరి చౌహాన్ (46) , మైనింగ్ సర్దార్ రామ్‌దేవ్ పండోల్ (49) మరణించారు. లైఫ్ కవర్ స్కీమ్ కింద మరణించిన వారి కుటుంబాలకు వెంటనే రూ. 1.5 లక్షల సహాయం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ పండగ్రే, కలెక్టర్ సూర్యవంశీ వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (%ఔజూ%) జనరల్ మేనేజర్‌ను ఆదేశించారు.ఈ సంఘటన తర్వాత, భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలను నివారించడానికి మైనింగ్ భద్రతా ప్రమాణాలను సమీక్షించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు జిల్లా కలెక్టర్. ప్రస్తుతం, రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# మేడిపల్లిలో హైవా బోటిక్ హోటల్ ప్రారంభం..!

## ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన - మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్..!





నమస్తే హైదరాబాద్, మార్చి 06 మేడిపల్లి :
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లిలో వరంగల్ హైవేకు అత్యంత సమీపంలో హైవా బోటిక్ హోటల్ ను మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా హోటల్ యజమాని హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ.. మేడిపల్లి ప్రాంత ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా సాధారణ ధరలతో లగ్జరీ రూమ్స్, బంక్వెట్ హాల్ సదుపాయాలు అందించాలనే ఉద్దేశంతో హైవా బోటిక్ హోటల్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనిని అందరూ వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా హుస్సేన్ నాయక్ జన్మదినం రోజునే హోటల్‌ను ప్రారంభించడంతో పలువురు ఆయనకు పెద్ద సంఖ్యలో పాల్గొని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్‌రావు, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ అనంతరెడ్డి, బోడుప్పల్ కార్పొరేటర్ సుమన్ నాయక్, నాయకులు అభిలాష్ రెడ్డి, మోదీ నాయక్, కాశీరాం,మదన్ నాయక్, చెల్పూరి వెంకన్న, స్టేట్ సెక్రటరీ రాంబాబు నాయక్, రాసమల్ల వెంకన్న, అనిల్, రఘు పలువురు నాయకులు తదితరులు కార్యక్రమంలో హాజరై పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలం చౌడూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల సంపత్, వాసర్ల సాగర్ కాంగ్రెస్ కండువ తీసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బి ఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరినవారికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని అన్నారు. బి ఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# రాచకొండ సత్తయ్య గౌడ్ కు ఆర్థిక సాయం అందజేసిన గ్రామ ప్రజలు

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన రాచకొండ సత్తయ్య గౌడ్ ఇటీవల తాడిచెట్టు పైనుండి ప్రమాదవశాత్తుగా కాలుజారి కింద పడడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వాట్సాప్ మెసేజ్ ద్వారా విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు వారి సహకారంతో 42,500 రూపాయలు రాచకొండ సత్తయ్య కు ఆర్థిక సాయం అందజేశారు. అందజేసిన వారిలో మాజీ ఎంపిటిసి ఎండి జాకీర్. కోనేటి నరసయ్య, జక్కి నర్సయ్య, రామగిరి కుమార్, రామగిరి మల్లేష్, తీగల వెంకన్న, కోనేటి వెంకన్న, గొడిశాల సోమయ్య, తీగల భాస్కర్, తీగల పరుశరాములు, తీగల కొమరయ్య, వర్రె కొమరయ్య, జక్కి బాలరాజ్, రామగిరి ఉపేందర్, బట్ట సురేష్, కన్న మహేష్, గ్రామ ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.



# సంపతి అంజయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన కళామండలి అధ్యక్షులు చిప్పలపెల్లి మల్లేష్ మాదిగ

నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 06) లక్ష డప్పులు వేల గొంతులు జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షులు సంపతి విష్ణు తండ్రి సంపతి అంజయ్య గుండె పోటుతో అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న తుంగతుర్తి నియోజకవర్గం కళామండలి అధ్యక్షులు చిప్పలపెల్లి మల్లేష్ మాదిగ జై భీమ్ కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర జిల్లా మండలాల నాయకులతో కలిసి అంజయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట మచ్చ నరసయ్య,కందుకూరి రవి, వేముల నాగరాజు,గుడిపాటి కొటేష్, మామిడి



శ్రావణ్, సుంకరి లింగయ్య ,చెరుకు శైలేందర్, సంపతి అనిల్,సంపతి కిరణ్, జై భీమ్ కళాకారుల సంక్షేమ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం పై హర్షం

## జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబ



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 6: రాష్ట్రంలో నిర్వహించినటువంటి మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ రెండు స్థానాలను గెలుచుకోవడం పై జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రంలో బిజెపి ఎదుగుదలకు ఇదే నిదర్శనం అని ఉపాధ్యాయులు గ్రాడ్యుయేట్స్ మేధావులు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా బిజెపిని గెలిపించారని టిఆర్ఎస్ పార్టీకి ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం లేకుండా పోయిందని అన్నారు తప్పకుండా వచ్చే ఏ ఎన్నికైనా బిజెపి విజయం సాధిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు కత్తుల నరేష్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గాజుల మహేందర్ ఉప్పుల లింగయ్య పూసపల్లి శ్రీనివాస్ బొంకూరి నవీన్ పోడేటి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఎస్సారెస్పీ జలాలు అందించాలని రైతుల నిరసన



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 6: ఎస్సారెస్పీ జలాలు చివరి భూముల వరకు అందించాలని కోరుతూ తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతులు ఏకంగా ఎస్సారెస్పీ కాలువలో కూర్చొని నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా పలువు రైతులు మాట్లాడుతూ గత సంవత్సరం మాకు పూర్తిస్థాయిలో ఎస్సారెస్పీ జలాలు వచ్చాయని దీంతోనే ఐదు ఎకరాలు నాటుపెట్టామని ప్రస్తుతం రెండు ఎకరాల పైగా నీళ్లు అందక ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తుంగతుర్తి అన్నారం ఎస్సారెస్పీ కాల్వకు గోదావరి జిల్లాలు పూర్తిస్థాయిలో నీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

# పెద్ద తండా గ్రామానికి చేరిన గోదావరి జలాలు

**అధికారులతో మాట్లాడి గోదావరి జలాలను విడుదల చేయించిన ఎమ్మెల్యే**



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) :పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నీటిపారుదల శాఖ అధికారుల తో మాట్లాడి రైతుల పంట పొలాలకు సాగునీటి విడుదల చేయాలని చేసిన కృషి ఫలించింది. దేవరుప్పుల మండలం పెద్దతండ గ్రామానికి చేరిన గోదావరి జలాలు చేరుకున్నాయి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రైతులకు అండగా నిలుస్తూ రైతుల కళ్ళలో ఆనందాన్ని నింపారు. గత పది రోజులుగా దేవాదుల కాలువలో సాగునీరు లేకపోవడంతో రైతులకు సాగునీరుని విడుదల చేసి పంటలను కాపాడింది. సాగు నీటిని విడుదల చేసి అన్నదాతలకు స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి దేవరుప్పుల మండలానికి దేవాదుల నుండి గోదావరి జలాలను అందించింది ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

# ఆరోగ్యకరమైన నవ సమాజం నిర్మిద్దాం

## భావితరాలకు ఉజ్వల బంగారు బాటలేద్దాం

### కొమ్మ ప్రేమ్ సాగర్ యాదవ్ రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు



నమస్తే హైదరాబాద్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడుకొమ్మ ప్రేమ్ సాగర్ యాదవ్ మాట్లాడుతూ రైతు ఐదేళ్లు భూమిలో బురదలో పెట్టుతనే మనము ఐదేళ్లు నోట్లో పెట్టుకుంటున్నామని రైతు చెమటూర్చి కష్టపడి పండిస్తేనే మనము తింటున్నామని అలాంటి రైతుకు ప్రతి ఒక్కరు మద్దతుగా ఉంటూ ఏదో ఒక విధంగా సహాయ సహకారాలు అందించాలని కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ అన్నారు. రైతుకు ప్రభుత్వం కూడా అన్ని విధాల సహాయ సహకారాలు అందియాలని వాళ్లను లాభసాయక వ్యవసాయానికి తోడ్పడుతూ దళారులను పూర్తిగా అరికట్టి రైతు పండించిన పంటకు రైతే గిట్టుబాటు ధర నిర్ణయించు కునే వెసల బాటు కల్పించాలి వారికి మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలి మంచి ఆరోగ్యకరమైన పంటలు పండిస్తే గిట్టుబాటు ధర రాకుంటే వాటికి ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ఏదో ఒక విధంగా సహాయము అందించాలని తెలిపారు. రైతు సంక్షేమ సేవా సంఘం రైతులకు మద్దతు తెలుపుతుంది అని రైతు కూడా అన్ని రకాల పంటలు పండించాలని తెలిపారు. రైతులు కూడా పంట మార్పిడి చేస్తూ అన్ని విధాల పంటలు పండించడానికి ముందుకు రావాలి ఆరోగ్యకరమైన లాభదాయకమైన పంటలను పండిస్తూ సమాజా ఆరోగ్యము కాపాడాలని రైతు సంక్షేమ సేవ సంఘం రైతులకు సూచనలు చేస్తూ అన్నం తినే ప్రతి వ్యక్తి అన్నం పెట్టే రైతుకు అండగా ఉండాలి రసాయనక ఎరువులు హైబ్రిడ్ పంటలు పూర్తిగా తగ్గించి సేంద్రియ వ్యవసాయం ద్వారా పాత పంటలు పండించడానికి రైతులు ముందుకు రావాలి అని కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ రైతులకు సూచనలు చేశారు ఆహారంతోనే ఆరోగ్యమని అందరూ గ్రహించి ముందుకు రావాలని కోరారు.

# గొల్లపల్లి స్టేజి వద్ద భోజనం చేసిన అగోరి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి స్టేజి వద్ద ఆగి భోజనం చేసిన అగోరి, అగోరిని చూసేందుకు గొల్లపెల్లి స్థానిక ప్రజలు ఎగ బడ్డారు వెంటనే పోలీసులు అగోరి వద్దకు చేరుకునీ అక్కడి నుంచి వెళ్లిపోవాలని ఆ గోరిని కోరారు వెంటనే అక్కడినుండి అగోరి వెళ్లిపోయారు.

# తాగునీటితో బైక్ క్లీనింగ్.

హైదరాబాద్ సిటీ: వాటర్‌బోర్డు సరఫరా చేసే తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించిన వ్యక్తికి అధికారులు జరిమానా విధించిన ఘటన జూబ్లీహిల్స్‌లో బుధవారం చోటుచేసుకుంది. వాటర్‌బోర్డు ఎండీ అశోక్ రెడ్డి పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్‌ప్రధాన రహదారిపై వెళ్తుండగా రోడ్డు నంబర్ 78లో నీరు లీకేజీ అవుతున్నట్లు గమనించాడు. స్థానిక జీఎం హరిశంకర్‌ను పరిశీలించాలని ఆదేశించారు. దీంతో ఆయన మేనేజర్‌తో కలిసి అక్కడికి వెళ్లి చూడగా ఓ వ్యక్తి వాటర్‌బోర్డుసరఫరా చేసే నీటితో బైక్‌ను కడుగుతున్నాడు.

# తోకలు తగిలించి భోజన ప్రియులను దోచేస్తున్నారు.

ఫుడ్ అంటే ఓ ఎమోషన్. తమకు నచ్చిన ఫుడ్ తినడానికి ఎంత దూరమైనా వెళ్తారు భోజన ప్రియులు. కడుపుకి రుచికరమైన భోజనం, కంటికి ఇంపుగా నిద్ర లేకుంటే, జీవితం ఎందుకు అన్నది కొందరి వెర్షన్. అలా హైదరబాద్ మహానగరంలో వెజ్ విషయంలో సంతోష్ దాబా ఓ బ్రాండ్ క్రియేట్ చేసింది. సరసమైన ధరలకే నోరూరించే వెజ్ భోజనాలని అందిస్తుంది.సంతోష్ దాబా వారికి హైదరాబాద్ నగరంలో అబిడ్స్, బంజారాహిల్స్, కొండాపూర్, కోకాపేట్, ప్యారడైజ్, మియాపూర్ అల్విన్ సర్కిల్, కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు, ఉప్పల్ ప్రాంతాల్లో మాత్రమే బ్రాంచెస్ ఉన్నాయి. సంతోష్ దాబా యాజమాన్యం ఎవరికి ఫ్రాంచైజ్ కూడా ఇవ్వలేదు. అయితే సమాజంలో అన్ని చోట్లా పెరిగినట్లే ఫుడ్ బిజినెస్‌లోనూ ఫేక్‌గాళ్ళు పెరిగిపోయారు.

సంతోష్ దాబా బ్రాండ్‌కు ఉన్న ఆదరణను క్యాష్ చేసుకునేందుకు.. సంతోష్ దాబా పేరును స్లైట్‌గా మార్చి.. జంట నగరాల్లో కుప్పలు తెప్పలుగా రెస్టారెంట్స్ వెలిశాయి. న్యూ సంతోష్ దాబా, రామ్ సంతోష్ దాబా, జై సంతోష్ దాబా అంటూ.. రకరకాల పేర్లు పెట్టి సంతోష్ దాబాను మాత్రమే హైలెట్ చేసి ముందు, వెనుక తోకలు తగిలించడం చేసేవారు.అమాయక కస్టమర్స్ అవి నిజమైన సంతోష్ దాబాలుగా భావించి భోజనం చేస్తున్నారు. కానీ అక్కడ శుభ్రత, క్వాలిటీ శూన్యం. దీంతో కస్టమర్స్ నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో సంతోష్ దాబా అసలు యజమాని సునీల్ చర్యలకు ఉపక్రమించారు. సంతోష్ దాబా పేరుతో యజమాని సునీల్‌కు కాపీరైట్ ఉండడంతో ఆ పేరుపై వ్యాపారాలు నిర్వహించి తన బ్రాండ్ దెబ్బ తీస్తున్నారని పిటిషన్ వేయడంతో కోర్టు పిటిషన్ స్వీకరించి విచారణ చేపట్టింది విచారణ జరిపిన ధర్మాసనం సంతోష్ దాబా పేరుకు ముందు, వెనకాల ఎలాంటి పదాలతో హోటల్ బిజినెస్ చేసుకోవడానికి వీలు లేదంటూ హైకోర్టు ఆదేశాల్లో పేర్కొంది. హైకోర్టు ఉత్తర్వులతో దాదాపు నగరంలో 200 చోట్ల సంతోష్ దాబా పేరుతో ఉన్న బోర్డులను బెయిలీఫ్, పోలీసులు తొలగించేశారు

# వివాహ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే :



**నమస్తే హైదరాబాద్ :** తాడికొండ నియోజకవర్గం తుళ్లూరు మండలంలో పెదపరిమి గ్రామంలో జరిగిన తమ బంధువులు నూతలపాటి శ్రీనివాసరావు కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో పెదకూరపాడు తెదేపా మండల అధ్యక్షుడు అర్తిమల్ల రమేష్, మాజీ ఎంపీపీ గల్లా బాబురావు, గంగినేని లీలావతి, కృష్ణకుమారి ఎమ్మెల్యే బంధువులు తదితరులు పాల్గొన్నారు

# నిశ్చితార్థ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే:



**నమస్తే హైదరాబాద్ :** తాడికొండ నియోజకవర్గం తుళ్లూరు లో జరిగిన తమ బాబాయ్ భాష్యం ఆంజనేయులు కుమారుడి నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

# రోకలితో భార్యపై దాడి తీవ్ర గాయాలు



**నమస్తే హైదరాబాద్ :** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని బెలుం సింగవరం గ్రామానికి చెందిన భర్త బిజ్జం చిన్న వెంకటరామిరెడ్డి (34) అనే మహిళపై దాడి చేశాడు. మద్యపానానికి బానిసగా మారిన భర్త బిజ్జం చిన్న వెంకటరామిరెడ్డి గురువారం భార్య మనోహరమ్మను రోకలితో కొట్టడంతో తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కొలిమిగుండ్ల పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన మనోహరమ్మను 108 అంబులెన్స్ లో బనగానపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు





# నాన్ స్టాప్ ఒంగోలు బస్సుకు తప్పిన పెను ప్రమాదం

**నమస్తే హైదరాబాద్ :** ,కందుకూరు నుండి ఒంగోలుకు వెళ్తున్న నాన్ స్టాప్ బస్సు కు తప్పిన పెను ప్రమాదం గురువారం తప్పింది.

అతివేగంతో రోడ్డు మార్జిన్ నుండి బస్సు కిందకి వెళ్ళింది.

బస్సు నిండా 50 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. ఈ సంఘటన సి.టి.యర్.ఐ సమీపంలో ఘటన చోటుచేసుకుంది. భయభ్రాంతులకు ప్రయాణికులు గురియ్యా రు.

# ఏ.కే.యూ నందు యూత్ పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ వి.సి, రిజిస్ట్రార్ తదితరులు




**నమస్తే హైదరాబాద్ :** ,కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిపాలనా భవనం ముందు ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోస్టర్ ను ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి గురువారం లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువతీ యువకుల భాగస్వామ్యం ఎంతో అవసరమని, మారిన కాలానికి అనుగుణంగా యువత తమ మేథా సంపత్తితో భారతావనిని ప్రపంచం లోని అన్ని దేశాల కంటే ప్రతి రంగం లోనూ ముందుకు తీసుకొని వెళ్లాలని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత యూత్ పార్లమెంట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్ లో ముందుకు సాగాలని, నేడు దేశానికి యువత అవసరం ఎంతో ఉందని, ప్రకాశం జిల్లా లోని యువత ఈ సదవకాశాన్ని వినియోగించుకొని దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు పేర్కొన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ నందు జరిగే యూత్ పార్లమెంట్ పోటీలలో 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ఉన్నటువంటి ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో గల యువత పాల్గొనవచ్చునని, అయితే ఈ పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి కలిగిన యువతీ యువకులు ముందుగా ప్రతి ఒక్కరూ తప్పని సరిగా మై భారత్ పోర్టల్ నందు తమ పేర్లు నమోదు చేసుకోవాలని, అదే విధంగా ఒక్క నిమిషం కాలం నిడివి కలిగిన "వాట్ డస్ వికసిత్ భారత్ మీన్ టూ యూ " అనే అంశం పైన వీడియో తీసి మార్చి 9వ తేదీ అర్ధరాత్రి 12 గంటల లోపు అప్లోడ్ చేయాలని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ యువతీ యువకులకు సూచించారు. యూత్ పార్లమెంట్ పోటీలలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ విద్యార్థులు, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన యువతీ యువకులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి దేశ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనే విధంగా సమాయత్తం కావాలని పలువురు వక్తలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, నెహ్రూ యువ కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ కమల్ షా,సహాయ ఆచార్యులు డాక్టర్ ఉబ్బా ఈత ముక్కల, జాస్మిన్ తోబాటు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, ఏకేయూ బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గత వైసిపి ప్రభుత్వంలో భూ అక్రమదారుల లపై చర్యలు తీసుకోండి! ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు

## భూ అక్రమాలపై చర్యలు తీసుకుంటాం మంత్రి అనగాని సత్యప్రసాద్




**నమస్తే హైదరాబాద్ :** అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు

నియోజకవర్గంలో కొన్ని దశాబ్దాలుగా ఉన్న గర్భకంద్రిక భూముల సమస్యకు పరిష్కారం చూపిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కందుకూరు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదములనుతెలిపారు.

లింగసముద్రం మండలం పెద్దపవని గ్రామంలో 493/1 సర్వే నెంబర్ లో ఉన్న గ్రామ కంఠం భూమిని గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు అప్పటి పంచాయతీ సెక్రెటరీ తో 493/1ఏ తప్పుడు సర్టిఫికెట్లు పొంది సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.. అది ముస్లిం కమ్యూనిటీకి చెందిన పీర్ల చావిడి స్థలం దానిపై తగు విచారణ జరిపి తక్షణమే చర్యలను తీసుకోవాల్సిందిగా కోరారు. లింగసముద్రం మండలం పెద్దపవని గ్రామంలో 7.88 ఎకరాల ఇనామ్ స్థలం ను వైసీపీ జడ్పిటిసి చెన్ను ప్రసాద్ ఆక్రమించుకొని భూ రికార్డులు ఎక్కించుకున్నారని దీనిపై విచారణ జరపవలసిందిగా కోరారు.

లింగసముద్రం మండలం యర్రరెడ్డిపాలెం గ్రామంలో అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ప్రజలకు నూతనంగా ఇల్లు నిర్మించుకొనుటకు నివాస స్థలాల రిజిస్ట్రేషన్స్ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల లోప్రస్తావించారు.

ఈ విషయంపై అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పిన పొజిషన్ సర్టిఫికెట్ ను గత వైసిపి ప్రభుత్వంలో ఇచ్చారు. దీనిపై ఇప్పటికే కోర్టులో కేసు వేసి ఉన్నదని పొజిషన్ సర్టిఫికేట్ రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై శాఖపరమైన చర్యలను తీసుకుంటామని తెలియజేశారు.

# ప్రజలు ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ కట్టా సాయి తేజ

**నమస్తే హైదరాబాద్ :**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రస్తుతం ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ కట్టా సాయి తేజ తెలిపారు. ప్రజలు అవసరమైతే తప్ప మధ్యాహ్నం సమయంలో బయటకు రావద్దని ఆయన సూచించారు. సాధ్యమైనంతవరకు చల్లని ప్రదేశాల్లో ఉండాలని, వదులైన, పలుచని కాటన్ దుస్తులు ధరించాలని డాక్టర్ సాయి తేజ తెలిపారు. నలుపు రంగు దుస్తులు ధరించకూడదని ఆయన వివరించారు. ఎక్కువగా మంచినీళ్లు, మజ్జిగ తాగాలని శీతల పానీయాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వారికి చల్లటి గాలి అందేలా చూసి శరీరాన్ని తడి బట్టతో తుడవాలని సూచించారు. ఒకవేళ బాధితుడు కోలుకోకపోతే వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లాలని డాక్టర్ సాయి తేజ తెలియ చేశారు. ఈ నిబంధనలను ప్రజలందరూ పాటించాలని ఆయన కోరారు.



# సిఎం సభ స్థలిపై సంగ్దిగ్దత...







**నమస్తే హైదరాబాద్ : .** మార్కాపురంలోనా... పొదిలి లోనా... అయోమయంలో అధికారులు... ఎక్కువశాతం మార్కాపురం వైపే మొగ్గు... పొదిలి లో సభాస్థలిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు... ప్రకాశంజిల్లా లో మార్చి 8 మహిళాదినొత్సవం సందర్భంగా మార్కాపురం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సభను అధికారులు ఏర్పాట్లు చేస్తుండగా అనుకొని విదంగా పొదిలి కి మార్చాలనే ప్రతిపాదన సిఎంఓ కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చినట్లు సమాచారం...

అందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పొదిలి లో స్థలాన్ని పరిశీలించారు.

ఏదైనా కొద్ది గంటల్లో సిఎం సభస్థలిపై సంస్దిగ్దితా తొలగనుంది. ఎక్కువశాతం మార్కాపురం వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం..

# ధ్యానం,వ్యాయామం ఆరోగ్యాన్ని పెంపొందించడం లో భేష్

## ధ్యాన మార్గమే ఆరోగ్య రక్షణకు సన్మార్గమన్న వి.సి

## నేటి రోజుల్లో ధ్యానం, ధ్యానం,వ్యాయామం ఆరోగ్యాన్ని పెంపొందించడం లో భేష్ధ్యాన మార్గమే ఆరోగ్య రక్షణకు సన్మార్గమన్న వి.సి

**నమస్తే హైదరాబాద్ :** ,నేటి రోజుల్లో ధ్యానం, వ్యాయామం అనేవి ప్రతి ఒక్కరి లోనూ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో ఎంతో భేషుగ్గా పని చేస్తాయని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి అన్నారు. స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ సమావేశపు హాలులో గురువారం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (శాయ్) ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రదానోపాన్యాసం చేశారు. సమావేశానికి ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వి.సి ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమనే సూత్రాన్ని ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ పాటించేందుకోసం తప్పకుండా కొన్ని ఆరోగ్య సూత్రాలను అనుసరించ వలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందులో భాగంగా సూర్యోదయాన్నే చేపట్టాల్సిన ధ్యానం, వ్యాయామం తదితర సన్మార్గాల గురించి ఆయన వివరించారు. వ్యాయామం, ధ్యానం అనేవి వయస్సుతో నిమిత్తం లేకుండా ఆరోగ్యాన్ని కాపాడు కునేందుకు ప్రతి ఒక్కరూ చేపట్ట వచ్చునని, ఈ ఆరోగ్య సూత్రాలను పాటించడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పెంపొందించు కోవడం తోబాటు స్థూలకాయం, పలు రకాలైన వ్యాధులు వ్యక్తుల నుంచి దూరమవుతాయని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సలక్షణమైన ఆరోగ్యం కోసం ధ్యాన ముద్రలో తరించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరొక అతిథి, ఒంగోలు నగరం లోని ప్రసాద్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్నా,పెద్దా అనే తారతమ్యం లేకుండా ఆరోగ్య సూత్రాలను పాటించడం ద్వారా సుఖవంతమైన జీవితం పొందవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా పలువురు యోగా మాస్టర్లచే




ఏటువంటి యోగాసనాలను చేపట్టినట్లయితే ఆరోగ్యాన్ని గణనీయంగా పెంపొందించు కోవచ్చునో ప్రయోగాత్మకంగా ఆసనాలు వేయించి సభికులను ఆనందింప జేశారు. ఏ.కే.యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దేవీ వర ప్రసాద్ మాట్లాడుతూ యోగా, వ్యాయామం అనేవి ఆరోగ్యాన్ని కాపాడు కోవడం కోసం ఉపయోగ పడతాయని, వీటిని పాఠశాల స్థాయి నుంచి వ్యాయామ ఉపాధ్యాయుల ఆద్వర్యంలో నేడు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఛాత్ర వ్యాయామోపాధ్యాయులు ఈ రెండు అంశాలను తమ శిక్షణలో పూర్తి స్థాయిలో అవగాహనను పెంపొందించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం సహాయ ఆచార్యుడు అడపాల వెంకటేశ్వర్లు వందన సమర్పణ తో కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది ఏ.కే.యూ కళాశాలకు చెందిన విద్యార్థులు, పలువురు ధ్యానం మాస్టార్లు పాల్గొన్నారు.

# వాక్ ఫర్ జీసస్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు - కె .సువర్ణ బాబు

**నమస్తే హైదరాబాద్ :** వినుకొండ మండలంలోని చాటగడ్డ పాడు గ్రామంలో బొగ్గుల బట్టీల దగ్గర ఉన్న యానాదులకు వాక్ఫార్ జీసస్ మినిస్ట్రీస్ ఏసుతో నడుచుట కే సువర్ణ బాబు వృద్ధులకు వితంతువులకు అనాధలకు దుప్పట్ల పంపిణీ చేసి క్రీస్తు ప్రేమను చూపియున్నారు వారికి వాక్య పరిచర్య చేసి క్రీస్తును గురించి సువార్తను గురించి వారికి వివరించి క్రీస్తు ప్రేమను చాటుకున్న కే సువర్ణ బాబు అనేకమైన ప్రాంతాలు తిరుగుతూ వెధవరాల్లను వృద్ధులను వికలాంగులను ఆహారం లేనివారికి ద్రాతృత్వాన్ని పంచుకుంటున్నాడు ప్రియ దేవుని బిడ్డలారా దేశంలో అనేకమంది అనాధలుగాను వికలాంగులుగాను ఆహారం లేని వారుగాను బ్రతుకుతున్నారు కే సువర్ణ బాబు మాట్లాడుతూ అనేక మందిని ఆదుకోండి ఆలోచించండి వారి పట్ల జాలి కనికరం చూపించి దాతృత్వం చూయించుకోండి క్రీస్తు ప్రేమ ఇదే అనేకమంది ప్రోత్సహిస్తూ అనేకమందిని ఆదుకోవటానికి ముందుకొస్తున్న వారిని వారి కుటుంబాన్ని వారి పరిచర్యను వారు చేస్తున్న ఉద్యోగాలను వారి కుటుంబాలను దేవుడు నూరంతాలు ఆశీర్వదించు గాక ఆమెన్






# వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**నమస్తే హైదరాబాద్ :** గుంటూరులోని శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ప్రభుత్వ చీఫ్ విప్ మరియు వినుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు బంధువు శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ నందిగం శ్రీనివాసరావు కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

# రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలో సత్తా చాటిన కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు




**నమస్తే హైదరాబాద్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలల రాష్ట్ర స్థాయిలో 04-03-2025, 05-03-2025 న నిర్వహించినటువంటి జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టులో కేఆర్ఆర్ కళాశాల కోదాడలో(3 సబ్జెక్టు లు) అర్థశాస్త్ర విభాగం, తెలుగు విభాగం, భౌతిక శాస్త్ర విభాగం కు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పాల్గొనడం జరిగింది. ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 21 కళాశాల విద్యార్థులతో పోటీలో పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడతాయి. ఈ పోటీల్లో అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కె. సైదులు తెలుగు శాఖ అధ్యాపకురాలు డాక్టర్ ఎన్. నిర్మల కుమారి మరియు భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు ఎ. సుమలత మరియు 16 మంది విద్యార్థులు హైదరాబాదులోని ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలో పాల్గొని ప్రశంస పత్రాలను అందుకోవడం జరిగింది. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హదసరాని మేడం మరియు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చందా అప్పారావు మరియు అధ్యాపకులు అభినందించడం జరిగింది.

# ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభం..

ఖమ్మం: ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు నుంచి ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈరోజు (గురువారం) నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మూడు గంటలపాటు పరీక్షలు జరుగనున్నాయి. విద్యార్థులను కాస్త ముందుగానే అంటే 8 గంటలకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. అలాగే 9.05 గంటలకు వచ్చిన విద్యార్థులను కూడా అధికారులు పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.. ఖమ్మం జిల్లాలో 72 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 18, 877 విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో బీఎన్ఎస్ఎస్ 163 యాక్ట్ అమలు చేస్తున్నారు. సెల్‌ఫోన్ సహా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాల్లోకి అనుమతించలేదు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండగా.. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించాయి. కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా ఆ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇంటర్ బోర్డు నిబంధలన ప్రకారం పరీక్షలు నిర్వహించాలని.. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని సిబ్బందిని ఇంటర్ జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశించారు.

# కే ఆర్ ఆర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సైదిరెడ్డికి డాక్టరేట్



నమస్తే హైదరాబాద్ : కోదాడ పట్టణంలోని కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ మ్యాథమెటిక్స్ అధ్యాపకుడిగా పనిచేస్తున్న బోళ్ళ సైదిరెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా ను పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ ఎస్ హరి సింగ్ నాయక్ మార్గదర్శకత్వంలో న్యూమారికల్ ఇన్వెస్టిగేషన్ అఫ్ ఎంహెచ్డీ( ఎం హెచ్ డి ) నాన్ న్యూటోనియన్ బౌండరీ లేయర్ ఫ్లూయిడ్ ఫ్లో ఓవర్ యాన్ ఎక్స్ పొనెన్షియల్లి స్ట్రెచింగ్ షీట్ అనే అంశంపై ఆయన పరిశోధన పత్రం సమర్పించి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్డీ డాక్టరేట్ పట్టా పొందారు. డాక్టరేట్ పట్టా పొంది పీహెచ్డీ పూర్తి చేసిన సైదిరెడ్డిని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హద్సరాణి మేడం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు, అధ్యాపకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రమాద గుంతను పరిశీలించిన మైనింగ్ అధికారులు



నమస్తే హైదరాబాద్ : మండలంలోని కొటికలపూడి గ్రామంలో ఇద్దరు చిన్నారులు పశువులు మేపటానికి వెళ్లి గుంతలో పడి చనిపోయిన నేపథ్యంలో నియోజకవర్గ జై భీమ్ రావ్ భారత్ పార్టీ సమన్వయకర్త హేబేలు కలెక్టర్ వెంకట మురళికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా మైనింగ్ ఆర్ ఐ రాజేంద్రప్రసాద్ స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. చిన్నారుల ప్రమాదానికి అక్రమ మైనింగ్ కారణమని జై భీమ్ రావ్ భారత్ పార్టీ సమన్వయకర్త హేబేలు అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. పూర్తి నివేదికను కలెక్టర్ కు అందజేస్తానని మైనింగ్ ఆర్ ఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్నె కు ఆర్థిక సహకారం

నమస్తే హైదరాబాద్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్నె పూర్వ విద్యార్థి, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి పెంచికల్ దిన్నె గ్రామ వాస్తవ్యులు నిమ్మల పాండురంగయ్య తన అర్ధాంగి అయిన కీర్తిశేషులు నిమ్మల ఝాన్సీ లక్ష్మి జ్ఞాపకార్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు10,016 రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుఎల్. శ్రీనివాసరావు, పాండురంగయ్య కి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కోసం దాతలు ముందుకు రావాలని ప్రభుత్వ పాఠశాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అందరూ కలిసి అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి. రాఘవరెడ్డి, ఏ. వెంకటేశ్వర్లు, కె ఆర్ శ్యాంసుందర్రావు, కె. యాదయ్య, ఎస్ అనిల్ కుమార్, డి ఏసు పాదం, బి లింగయ్య పాల్గొన్నారు.



# కోదాడ రామాలయానికి అడ్లూరు శివాలయానికి భారీ విరాళం

- మూడు లక్షల ఆరువేల రూపాయలు అందజేసిన నారప రాజు లక్ష్మీనారాయణ
- పింగళి అమూల్య కూతుర్లు హర్షిని మేఘన
- దాతలను అభినందించిన ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు
- ఆధ్యాత్మిక దాతృత్వాలు పుణ్యకార్యాలు

నమస్తే హైదరాబాద్ : ఆధ్యాత్మిక దాతృత్వాలు పుణ్య కార్యాలని కోదాడ రామాలయం ఆలయ కమిటీ చైర్మన్ నాగు బండి రంగా మరియు అడ్లూరు శివాలయ గుడి నిర్వాహకులు పింగళి నర్సిరెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణం పింగళి అమూల్య వీధికి చెందిన ప్రముఖ ఎన్నారై నారప రాజు లక్ష్మీనారాయణ పింగళి అమూల్య కూతుర్లు హర్షిని, మేఘన లు కోదాడ రామాలయం అభివృద్ధికి 1 లక్ష,53 వేల రూపాయల విరాళం అందజేసిన సందర్భంగా దాతలను అభినందిస్తూ మాట్లాడారు. ఉన్నత విద్యలు అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉండి అమెరికాలో స్థిరపడి జన్మభూమి కోదాడకు ఏదో ఒకటి చేయాలని సంకల్పంతో దాచుకున్న డబ్బులను ఆలయానికి విరాళం అందజేసిన హర్షిని మేఘన అభినందనీయుల అని పలువురు కొనియాడారు. వారిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది ఆలయ అభివృద్ధికి భాగస్వాములు కావాలని కోరారు. అదేవిధంగా అడ్లూరులో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి1 లక్ష యాభై మూడు వేల రూపాయలు దేవాలయ నిర్వాహకులు పింగళి నర్సిరెడ్డికి ఇదే రోజు అందజేశామని దాతలు నారపరాజు లక్ష్మీనారాయణ పింగళి అమూల్య తెలిపారు. అమెరికాలో స్థిరపడి





తన సొంత పుట్టిన ఊరు కోదాడ లోని దేవాలయాల అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు ఆలయ నిర్వాహకులు సభ్యులు పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవాని నగర్ విరాళాల కమిటీ సభ్యులు సేకు రమేష్, బండారు శ్రీనివాసరావు, జూలూరు బసవయ్య, సిరంగి నరసింహారావు, గరిడేపల్లి లక్ష్మణరావు, అవినాష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో భానుడి భగభగలు..



ఏపీలో కొన్ని మండలాల్లో శుక్రవారం (07-03-25)నాడు తీవ్ర వడగాల్పులు, వడగాల్పులు వీచే అవకాశముంది. ఆ మేరకు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ గురువారంనాడు వాతావరణ హెచ్చరిక జారీ చేసింది. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ, సీతంపేట మండలాల్లో తీవ్ర వడగాల్పుల(మొత్తం 2 మండలాలు) ప్రభావం ఉండే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే శుక్రవారంనాడు ఏపీలో 84 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశముందని తెలిపారు.వడగాల్పులు వీచే అవకాశం ఉన్న మండలాలు (84):

శ్రీకాకుళం జిల్లా 9, విజయనగరం 13, పార్వతీపురం మన్యం 11, అల్లూరి సీతారామరాజు 9, అనకాపల్లి 1, కాకినాడ 4, తూర్పుగోదావరి 8, పశ్చిమగోదావరి 1, ఏలూరు 8, కృష్ణా 7, గుంటూరు 8, బాపట్ల జిల్లాలోని 5 మండలాల్లో వడగాల్పులు ప్రభావం ఉంటుంది. అలాగే శనివారం నాడు (08 మార్చి 2025) 80 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. వడగాల్పులు వీచే మండలాల పూర్తి వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి..

గురువారంనాడు ఇలా..

ఇవాళ గురువారం(మార్చి 06) అనకాపల్లి జిల్లా నాతవరంలో 39.9ళీ%జ%, తూర్పుగోదావరి జిల్లా గోకవరం, కృష్ణా జిల్లా తోట్లవల్లూరులో 39.9ళీ%జ%, చిత్తూరు జిల్లా సింధురాజపురంలో 39.7ళీ%జ%, నంద్యాల జిల్లా బండి ఆత్మకూరులో 39.5ళీ%జ% అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. గురువారం 7 మండలాల్లో తీవ్ర, 68 మండలాల్లో వడగాల్పులు వీచాయని అన్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఎండదెబ్బ తగలకుండా టోపీ, గొడుగు, టవల్, కాటన్ దుస్తులు ఉపయోగించాలి. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలి. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలి. గుండె జబ్బులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగకూడదని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి కూర్మనాథ్ సూచించారు.

# కాషాయమయమైన ఉత్తర తెలంగాణ

## బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి

నమస్తే హైదరాబాద్ : భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి పిలుపుమేరకు టీచర్స్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎమ్మెల్సీలు ఘన విజయం సాధించినందుకు నేరేడుచర్ల మండలం పట్టణ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో అధ్యక్షులు నాగిరెడ్డి ఏర్పాటుచేసిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న బిజెపి పార్టీ సూర్యపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీగా మల్కా కొమరయ్య పెల్లి మరియు ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా చిన్నమైల్ అంజిరెడ్డిల ఘన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ 14 నెలల కుతంత్ర పాలన తెలంగాణ ఉపాధ్యాయులు పట్టభద్రులు తిరస్కరించారని బిజెపి వైపే తెలంగాణ ఉపాధ్యాయులు పట్టభద్రులు ఉండి బిజెపికి పట్టం కట్టారని అన్నారు. ఉత్తర తెలంగాణ బిజెపి కంచుకోటగా మారిందని అన్నారు. ఈ విజయంలో పాలుపంచుకున్న ఉపాధ్యాయులకు పట్టభద్రులకు బిజెపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బిజెపి శ్రేణులు బాణసంచా కాల్చి స్వీట్స్ పంపిణీ చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్లు పార్థన పోయిన విజయ్ కుమార్, సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, పాలక వీడు మండల అధ్యక్షులు నరి నాయక్, సీనియర్ నాయకులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, తాళ్లూరి రమేష్ నాయుడు, నంద్యాల వెంకటరెడ్డి, జూలూరి అశోక్, అంబటి నాగేశ్వరరావు, కాంపెల్లి నారాయణరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి, ఆకుల జగతయ్య, ఏమి రెడ్డి శంకర్ రెడ్డి, నందిపాటి హిందూజ, కాలం నాగయ్య, కాంపెల్లి నారాయణరెడ్డి, పందిరి శ్రీనివాస్ రెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డి, వెన్నం సురేష్, కాల్వ సైదులు తదితరులు పాల్గొన్నారు.




# కాసులకు కనెక్షన్లు.. ఏఈల అక్రమ వసూళ్లకు అడ్డేలేదు

హైదరాబాద్ సిటీ: కాసులిస్తే నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ కనెక్షన్లు జారీ చేస్తూ కొంతమంది ఏఈలు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. తక్కువ లోడ్లతో కొత్త కనెక్షన్లు జారీ చేస్తున్నారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) నిబంధనల ప్రకారం 20 కిలోవాట్ల లోడ్‌కు మించి విద్యుత్ కనెక్షన్లు తీసుకోవాలంటే ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్‌శాఖకు డీడీ రూపంలో డబ్బులు చెల్లించాలి.

## ముఖ్యమంత్రి బహిరంగ సభ ప్రదేశానికి సస్పెన్స్ కు తెర..?



నమస్తే హైదరాబాద్ :
మార్కాపురం .. పట్టణంలో
సమయం తక్కువగా ఉండడం వల్ల సీఎం బహిరంగ సభకు స్థలం మార్పు అనివార్యం.. అందుకోసం సీఎం సభ మార్కాపురం సాయి బాలాజీ పాఠశాల ఎదురుగా హుటాహుటిన జరుగుతున్న పనులు. అన్నిటికీ అనుకూలంగా ఉండటమే కాకుండా గత సంవత్సరంలో కూడా ఇక్కడే నిర్వహించడం జరిగింది. దాదాపు ఇదే ఫైనల్ కావచ్చు అనేది అదికారుల సమాచారం..

## ఆలపాటి గెలుపునకు తిరుపతిలో మొక్కలు తీర్చుకున్న బుజ్జి :



నమస్తే హైదరాబాద్ : ఉమ్మడి జిల్లా తెదేపా నాయకులు, మాజీ జి డి సి సి బ్యాంక్ డైరెక్టర్ పెదకూరపాడు గ్రామానికి చెందిన నెలకుదుటి బుజ్జి తన రాజకీయ గురువు ఆలపాటి రాజా కూటమి ఎమ్మెల్సీ గా గెలుపొందిన తరుణంలో బుజ్జి స్వయంగా తన బృందంతో తిరపతి వెళ్లి మొక్కలు సమర్పించుకున్నారు ఆలపాటి మరెన్నో పదవులు చేపట్టాలని బుజ్జి మనసారా కోరుకున్నారు

## తెలంగాణపై చంద్రబాబుకు నిజంగా ప్రేమ ఉంటే.. ఆ లేఖ రాయాలి! హరీశ్ రావు డిమాండ్

తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యల్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్టు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. చంద్రబాబుకు నిజంగానే తెలంగాణపై ప్రేమ ఉంటే తెలంగాణ ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అభ్యంతరం లేదని కేంద్రానికి, సీడబ్ల్యూసీకి లేఖ రాయాలని, గోదావరి మీద నిర్మిస్తున్న సమ్మక్క సాగర్, సీతమ్మ సాగర్, వార్ధ, కాళేశ్వరం మూడవ ప్రాజెక్టుకి, అలాగే నల్గొండ జిల్లాలో డిండి ఎత్తిపోతల పథకానికి, కల్వకుర్తి, పాలమూరు ప్రాజెక్టులకు నీటి కేటాయింపుల విషయంలో అభ్యంతరం లేదని కేంద్రానికి చంద్రబాబు లేఖ రాయాలి హరీశ్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం ఓ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ.. తనకు రెండు రాష్ట్రాలు రెండు కళ్లలాంటివి అని, సమన్యాయం కోరుకుంటున్నాను అనడం హాస్యాస్పదం అంటూ హరీశ్ రావు ఎద్దేవా చేశారు. అదే నిజమైతే నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఎండబెట్టి, కుడి కాలువ నిండుగా నీళ్ళు తీసుకువెళ్లడం సమంజసమేనా, సమన్యాయమేనా? అని ప్రశ్నించారు.ఖమ్మం, నల్గొండలో నీళ్ళు లేక పంటలు ఎండుతున్నాయని ఆ పాపం రేవంత్ రెడ్డి, ఆయన గురువు చంద్రబాబుది అని మండిపడ్డారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ కృష్ణా జలాల్లో ఏపీ 512 టీఎంసీల నీరు మాత్రమే వాడుకోవాల్సింది, ఇప్పటికే 657 టీఎంసీల నీరు వాడుకుంటున్నారని, తెలంగాణకు 343 టీఎంసీలు రావాల్సింది, 220 టీఎంసీలు మాత్రమే వచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో కలిసి చంద్రబాబు తెలంగాణకు అన్యాయం చేశారని, రేపటి రోజున తెలంగాణలో తాగునీటికి, సాగునీటికి తీవ్ర కరువు ఏర్పడనుందని ఇది సమన్యాయం ఎలా అవుతుందని మండిపడ్డారు. చంద్రబాబు కాళేశ్వరం ప్రాజెక్టును ఆపేయత్నం చేయలేదని అన్నారని, కానీ వాస్తవానికి 2018 జూన్ 13న ఏపీ సీఎంగా ఉన్న చంద్రబాబు కేంద్రానికి కాళేశ్వరానికి వ్యతిరేకంగా లేఖ రాశారని గుర్తు చేశారు. కాళేశ్వరం అనుమతులు రద్దు చేయాలని, ఆ ప్రాజెక్టు పనులు నిలిపివేసేలా ఆదేశాలు జారీ చేయాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరినట్లు హరీశ్ రావు తెలిపారు. చంద్రబాబు దత్తత తీసుకున్న జిల్లాల్లో పాలమూరు ప్రాజెక్టు, దిండి ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలను కూడా చంద్రబాబు వ్యతిరేకిస్తూ లేఖలు రాసినట్లు వెల్లడించారు.

## ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ మరియు ఏం.అర్.ఓ.కార్యాలయ ఆవరణలో అభివృద్ధి పనులను పరిశీలించిన (ఏం.పీ.పీ.) రామిశెటి





నమస్తే హైదరాబాద్ : ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ మరియు ఏం.అర్.ఓ.కార్యాలయ ఆవరణలో అభివృద్ధి పనులను పరిశీలించిన (ఏం.పీ.పీ.) రామిశెట్టి,ఏం.అర్.ఓ.శుభాని ..ముదినేపల్లి మండల పరిషత్ కార్యాలయము మరియు తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో.. జరుగుతున్న కాంపౌండ్ వాల్..అభివృద్ధి పనులను ఎం.పీ.పీ.రామిశెట్టి సత్యనారాయణ,ఏం.అర్.ఓ. సుభాని తో కలిసి పరిశీలించారు...ఎంపీపీ రామిశెట్టి మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా అసంపూర్ణంగా ఉన్న మండల పరిషత్ కార్యాలయం ఎంతో అభివృద్ధి చేశామని...అలాగే మండల పరిషత్ నిధులతో అన్ని గ్రామాలు అభివృద్ధి చేయటానికి క్రుషి చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమం లొ.. పెయ్యేరు వైస్ సర్పంచ్ దివి సతీష్,,అర్.ఐ. రాజశేఖర్, రెవిన్యూ సిబ్బంది,, గంటా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్న కొమ్మాలపాటి :





నమస్తే హైదరాబాద్ : పెదకూరపాడు మండలం గారపాడు గ్రామంలో శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థాన శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో రమేష్ గల్లా బాబు వడ్లమూడి అప్పారావు మక్కిన సాగర్ బండారు నవీన్ పెనుముచ్చు రమేష్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## - రైతు హితంకోసం నిరంతరం శ్రమించే సి ఎం చంద్రబాబు

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



నమస్తే హైదరాబాద్ : ఆంద్ర రాష్ట్రములో నాడు నేడు..భవిష్యత్తులో ఇంకెప్పుడైనా రైతన్నలకు అండగా నిలిచే ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ మనదే అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ రైతన్నలకు గత వైసీపీ ప్రభుత్వం అన్ని విధాలుగా మోసం చేసిందని, దీంతో ఆంధ్రరాష్ట్రంలోని రైతన్నలను జగన్ మోహన్ రెడ్డిను ఓడించేందుకు కంకణం కట్టుకొని,కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో,చంద్రబాబు నాయుడుపై విశ్వాసంతో భారీ స్థాయిలో కూటమి అభ్యర్దులైన తమను గెలిపించారని,వారి కోసం కూటమి ప్రభుత్వం,ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటి సి.ఎం.పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తున్నారని అన్నారు.ముఖ్యంగా నేడు మంచి ప్రభుత్వంలో వరి వేసుకొని మంచి పంటలు వేసుకునే సమయములో నేడు పి.ఎ.సి.ఎస్.ద్వారా రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నారని,అయితే టెస్టింగ్ కోసంగా ప్రతి రైతు తన ధాన్యాన్ని తీసుకొని అగ్రికల్చరల్ కార్యాలయానికి వెళ్లి టెస్ట్ చేసుకోవడం, తరువాత రైస్ మిల్లర్స్ బస్తాలు ఇచ్చినప్పుడు మాత్రమె వడ్లు తీసుకుపోయే పరిస్థితి ఉంది.కానీ రైతులకు వడ్లు పట్టే కూలీలు నిర్ణయించడంలో పి.ఎ.సి.ఎస్.కు అధికారం ఇచ్చినందు వలన రైతులకు,పి.ఎ.సి.ఎస్.కు మధ్య సంబంధం లేని కారణంగా నేడు రైతన్నల పోలాలలోనే వడ్లు ఆగిపోయే పరిస్థితి వచ్చిందని,తీరా రైతులు వడ్లు తీసుకొని రైస్ మిల్లుల దగ్గరకు వెళ్తే,మళ్ళీ మార్చిన్ టెస్ట్ చేసి ఎక్కువగా ఉంది,తరుగు ఎక్కుఅవగా తగ్గిస్తామని చెబుతున్నారని,ఈ సందర్భంగా సివిల్ సప్లైస్ అధికారులు పూర్తిస్థాయిలో స్పందించి,తగు చర్యలు తీసుకోవాలని,సంబంధిత శాఖా మంత్రి పూర్తిస్థాయిలో స్పందించాలని కోరారు. ల్యాండ్ కన్వర్షన్ ద్వారా రెట్టింపు ఛార్జీలు చెల్లించి నష్టపోతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా ఒకేసారి ల్యాండ్ కన్వర్షన్ ఫీజు ఉండేలా చేయాలని అసెంబ్లీలో కావ్య క్రిష్ణారెడ్డి ప్రశ్నించగా, దానికి సాను కూలంగా రెవెన్యూ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ స్పందించారు.

## విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు మంత్రి లోకేష్ కీలక నిర్ణయం.

అమరావతి, మార్చి 6: విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు అందరం కలిసికట్టుగా కృషిచేయాల్సిన అవసరం ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కళాశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై మండలి సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. కళాశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యలు ఎవరికైనా బాధాకరం. విద్యాశాఖ మంత్రి అయిన తర్వాత ఎవరైనా విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడితే.. సొంత పిల్లలకు జరిగినట్లుగా భావించి అధికారులు స్పందించాలని చెప్పానని మంత్రి లోకేష్ అన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలకు ఒక ప్యాట్రన్ అంటూ ఏమీ లేదని 2016లో 6 గురు చనిపోతే.. 2019లో నలుగురు చనిపోయారన్నారు. 2021లో ఏడుగురు చనిపోయారు. 2022లో 12 మంది, 2023లో 17మంది, 2024లో ఆరుగురు చనిపోయారు. విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయనే ప్యాట్రన్ లేదు. అయితే ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఇవన్నీ ఇంటర్ విద్యలోనే చోటుచేసుకున్నాయి. టెక్నికల్ ఎడ్యుకేషన్ విషయానికి వస్తే.. ఒకేడాది ఒకరిద్దరు చనిపోతే, మరో ఏడాది 11 మంది, మరో ఏడాది ఒకరు చనిపోయారు. దీనికి ప్యాట్రన్ లేదు. యూనివర్సిటీల్లో కూడా ఆత్మహత్యలు జరిగాయి. 2014 నుంచి 18 మంది చనిపోయారు. విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు స్కూల్ వెల్ నెస్ టీమ్స్ ఏర్పాటు స్కూల్ వెల్ నెస్ టీమ్స్ ఏర్పాటుచేసి ప్రైవేటు, ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు ఓరియంటేషన్ ఇచ్చి ఎర్లీయర్ సింప్టమ్స్ ను క్యాచ్ చేయాల్సిన అవసరం ఉంది. కేవలం జూనియర్ కాలేజీల నుంచి విశ్వవిద్యాలయాల వరకే కాకుండా పాఠశాల విద్యలో కూడా లైంగిక వేధింపుల ఆరోపణలు వస్తున్నాయి. స్కూల్ ఎడ్యుకేషన్‌లో కూడా సుమారు 280 మంది కౌన్సిలర్స్ ను నియమించామని అన్నారు. వారు ఉపాధ్యాయులకు కూడా శిక్షణ ఇచ్చి ఎర్లీ సింప్టమ్స్ ను పిల్లల ప్రవర్తనలో మార్పును గమనించి, సరిచేయడంతో పాటు ప్రాపర్ కౌన్సిలింగ్ చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఆత్మహత్యల నివారణకు అమెరికాకు చెందిన క్యూపీఆర్ ఇన్ స్టిట్యూట్ వారు బెంగళూరులో ఓ పార్ట్నర్‌తో ఒప్పందం చేసుకున్నామని, స్కూల్ కౌన్సిలర్ ట్రైనింగ్ కోసం గైడెన్స్, ఇంటర్వెన్షన్, క్రైసిస్ సపోర్ట్ మేనేజ్‌మెంట్ కు వారితో సంప్రదిస్తున్నామన్నారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం టెలీ కౌన్సిలింగ్ సర్వీస్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పిల్లల్లో ఒత్తిడి, ఆందోళన తగ్గించేందుకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల విషయానికి వస్తే.. మెంటర్ మెంటీ సిస్టమ్ కూడా తీసుకురావడం జరిగింది. ఎన్ సీసీ, రెడ్ క్రాస్ ను కూడా పాఠశాల విద్యలో తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఎన్ సీసీ డైరెక్టరేట్ ఇవ్వాలని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ గారిని కూడా కోరడం జరిగింది. రెప్యుటెడ్ ఎన్జీవోస్ తో ఒప్పందం కుదుర్చుకుని ఆత్మహత్యలు నివారించాలని, పిల్లల్లో ఎర్లీ సింప్టమ్స్ ను గుర్తించాలని మా అధికారులకు కూడా చెప్పడం జరిగింది.

# సినిమా



## చెఫ్ మంత్ర అంటూ నవ్వులు పూయిస్తున్న సుమ..

తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహా ఎప్పటికప్పుడు సరికొత్త కంటెంట్ చిత్రాలను, వెబ్ సిరీస్ లను అడియన్స్ ముందుకు తీసుకువస్తుంది. అలాగే ప్రేక్షకులను ఎంటర్టైన్ చేసేందుకు టాక్ షోస్ సైతం స్ట్రీమింగ్ చేస్తుంది. ఇక ఇప్పుడు మరో ఎగ్జైటింగ్ కార్యక్రమాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. అదే చెఫ్ మంత్ర ప్రాజెక్ట్ %ఖ%. యాంకర్ సుమ కనకాల హోస్టింగ్ చేస్తున్న ఈ షో మార్చి 6 నుంచి రాత్రి 7 గంటలకు ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. ఇప్పటికే చెఫ్ మంత్ర సీజన్ 1, 2, 3 టేస్టీ ఎంటర్టైన్మెంట్ ను ఈ సీజన్ 4 మరింతగా అందించనుంది. ప్రాజెక్ట్ కె అంటే ఏంటీ ? అనే క్యూరియాసిటీని సైతం ప్రేక్షకులలో క్రియేట్ చేస్తుంది. ఈ షోలో యాంకర్ సుమతోపాటు నటుడు జీవన్ కుమార్ సైతం సందడి చేస్తున్నారు. ఈ షోలో సీరియల్ యాక్టర్స్ అమర్ దీప్ %-% అర్జున్, దీపికా రంగరాజు %-% సమీరా భరద్వాజ్, సుప్రిత- యాదమ్మరాజు, ప్రష-ధరణి, విష్ణుప్రియా-పృథ్వీ జోడీలు రుచికరమైన వంటకాలను ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు. ఈ షోలో తెలుగింటి వంటలతోపాటు సర్ ప్రైజ్ చేసే క్రియేటివ్ వంటకాలు ప్రతి ఎపిసోడ్ లో చెఫ్ మంత్ర ప్రాజెక్ట్ కె సీజన్ 4లో అందించనుంది. ప్రస్తుతం ఈ సీజన్ 4 తొలి ఎపిసోడ్ స్ట్రీమింగ్ అవుతుంది.



## చేతి గోర్లను చూసి మీరెంత కాలం జీవిస్తారో ఇట్టే చెప్పొచ్చు..!



మరణం ఎప్పుడు ఎలా సంభవిస్తుందో ఎవరికీ తెలియదు. అయినప్పటికీ మనం ఎంతకాలం జీవించగలమో తెలుసుకోవాలని అందరికీ ఆసక్తిగా ఉంటుంది. కానీ మనం ఎంతకాలం జీవించగలమని ఎవరినైనా అడిగినప్పుడు సాధారణంగా చెప్పే కామన్ ఆన్సర్ ఏంటంటే.. జీవితం, మరణం రెండూ ఆ దేవుని చేతుల్లోనే ఉన్నాయని చెబుతుంటాం. కానీ జీవితానికి, మరణానికి మధ్య సంబంధం మీ గోళ్లలోనే ఉందనే విషయం మీకు తెలుసా? అవును.. మనం ఎంతకాలం జీవించగలమో మన గోర్లు చూసి ఇట్టే తెలుసుకోవచ్చు. ఈ షాకింగ్ విషయాన్ని హార్వర్డ్ మెడికల్ స్కూల్ పరిశోధకుడు డేవిడ్ సింక్లైర్ వెల్లడించారు.గోళ్ల పెరుగుదల ఆధారంగా, ఒక వ్యక్తి మరణం నిర్ణయించబడుతుందని వీరి అధ్యయనంలో తేలింది. ఒక వ్యక్తి ఎప్పుడు మరణిస్తాడు, అతని జీవితకాలం ఎంత అనే ప్రశ్నకు ఎవరి దగ్గర సమాధానం ఉండదు. కానీ దీనికి సమాధానం ఇప్పుడు జన్యు శాస్త్రవేత్త డాక్టర్ డేవిడ్ సింక్లైర్ కనుగొన్నారు. ఒక అధ్యయనం ప్రకారం గోళ్ల ఆరోగ్యం, వాటి పెరుగుదల ఒక వ్యక్తి జీవితకాలం నిర్ణయిస్తుందని, అతను ఎప్పుడు చనిపోతాడో కూడా చెబుతుందని ఆయన చెబుతున్నారు.

ఎవరు ఎక్కువ కాలం జీవిస్తారు?

డాక్టర్ డేవిడ్ సింక్లెయిర్ ప్రకారం.. మీ గోళ్ల ఆరోగ్యం శరీరంలో కొత్త కణాలు ఏర్పడే వేగాన్ని ప్రతిబింబిస్తుంది. అతని పరిశోధన ప్రకారం.. మీ గోళు వేగంగా పెరుగుతున్నట్లయితే, మీకు నెమ్మదిగా వృద్ధాప్యం వస్తుందని చెప్పవచ్చు. అంటే మీరు ఎక్కువ కాలం జీవిస్తారు. కాబట్టి గోళ్ల పెరుగుదలను సరిగ్గా పర్యవేక్షించడం చాలా ముఖ్యం. ఈ విధంగా మీరు ఎంత కాలం జీవిస్తారో తెలుసుకోవచ్చు.ఎవరు త్వరగా చనిపోతారు?

డాక్టర్ డేవిడ్ సింక్లెయిర్ ప్రకారం.. గోర్లు నెమ్మదిగా పెరిగే వారు త్వరగా చనిపోతారు. ఆ వ్యక్తుల వయస్సు సాపేక్షంగా తగ్గుతుందని ఆయన అన్నారు. నిజానికి, గోళ్ల పెరుగుదల ఒక వ్యక్తి తీసుకునే ఆహారంపై ఆధారపడి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. గోళ్లను చూసి ఒంట్లోని రోగాలను కూడా గుర్తించవచ్చు. అందువల్ల గోర్ల ఆరోగ్యంపై అధిక శ్రద్ధ పెట్టడం అవసరం. గోర్లు పెరుగుదలను బట్టి మీ వయస్సు, ఆయుష్షు నిర్ధారణ అవుతాయి.

## ఆ పథకాల్లో పెట్టుబడితో రాబడి వరద.. ఎఫ్డీ కంటే మెరుగైన స్కీమ్స్ ఇవే..!



తాజాగా చాలా బ్యాంకులు తమ ఎఫ్డీలపై వడ్డీ రేట్లను తగ్గించడంతో ప్రారంభించినందున చాలా మంది పెట్టుబడిదారులు ఇప్పుడు మెరుగైన రాబడిని పొందడానికి ఇతర పెట్టుబడి మార్గాలను అన్వేషిస్తున్నారు. మీరు ఫిక్స్డ్ డిపాజిట్ల కంటే మెరుగైన రాబడి కోసం చూస్తుంటే మీకు అనేక గొప్ప ఎంపికలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఎఫ్డీ స్కీమ్స్ భద్రత, స్థిర వడ్డీని అందిస్తాయి కానీ దాని వడ్డీ రేట్లు తరచుగా ద్రవ్యోల్బణాన్ని అధిగమించడంలో విఫలమవుతాయని చెబుతున్నారు. అందుకే పెట్టుబడిదారులకు ఇప్పుడు మెరుగైన రాబడిని ఇచ్చే, అలాగే రిస్కను సమతుల్యంగా ఉంచే ఎంపికలు అవసరమని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఎఫ్డీల కంటే అధిక రాబడినిచ్చే పథకాలపై ఓ లుక్కేద్దాం.

పొదుపు ఖాతాలుమీరు ఫిక్స్డ్ డిపాజిల్ల కంటే మెరుగైన వడ్డీ రేట్లు పొందాలనుకుంటే, అలాగే పూర్తి లిక్విడిటీని కొనసాగించాలనుకుంటే చిన్న ఫైనాన్స్ బ్యాంకులలో పొదుపు ఖాతాలు మంచి ఎంపిక కావచ్చు. ఈ బ్యాంకులు 7 శాతం వరకు వడ్డీని అందిస్తాయి, ఇది సాంప్రదాయ బ్యాంకుల కంటే చాలా ఎక్కువ. అయితే వీటిల్లో డిపాజిట్లపై రూ. 5 లక్షల వరకు డీఐసీజీసీ ద్వారా బీమా రక్షణ కూడా ఉంటుంది. అయితే ఈ బ్యాంకుల్లో వడ్డీ రేట్లు కాలానుగుణంగా మారవచ్చు.

పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలుమీ పెట్టుబడిపై మీకు పూర్తి భద్రత, ప్రభుత్వ హామీ కావాలంటే పోస్ట్ ఆఫీస్ నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఉత్తమ ఎంపికలుగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఈ స్కీమ్ ద్వారా సెక్షన్ 80సీ కింద పన్ను ఆదా చేసుకోవచ్చు. ప్రభుత్వ బాండ్లు, ఆర్బీఐ బాండ్లుమీరు పూర్తి భద్రతతో ఎఫ్డీ కంటే మెరుగైన వడ్డీని కోరుకుంటే ప్రభుత్వ బాండ్లు, ఆర్బీఐ బాండ్లు సరైన ఎంపికగా ఉంటాయి. అవి చాలా కాలం పాటు స్థిరమైన రాబడిని ఇస్తాయి. ప్రభుత్వ హామీతో సురక్షితమైన పెట్టుబడిగా ఉంటుంది. ఎఫ్డీ కంటే మెరుగైన వడ్డీ రేటు ఉంటుంది.

స్టాక్స్లో పెట్టుబడిమీరు కొంచెం రిస్క్ తీసుకొని క్రమం తప్పకుండా ఆదాయం పొందాలనుకుంటే, డివిడెండ్ చెల్లించే బ్లూ-చిప్ స్టాక్స్లో పెట్టుబడి పెట్టడం మంచి ఎంపిక కావచ్చు. స్టాక్ ధర పెరిగితే మూలధన పెరుగుదల సాధ్యమవుతుంది. అలాగే బ్లూ-చిప్ కంపెనీలు స్థిరత్వాన్ని అందిస్తాయని కాబట్టి మెరుగైనా రాబడిని పొందవచ్చు.

బంగారంపై పెట్టుబడులు దవ్యోల్బణం నుంచి రక్షణకు బంగారాన్ని ఎల్లప్పుడూ అత్యంత నమ్మదగిన మార్గంగా పరిగణిస్తారు. మీరు భౌతిక బంగారం, గోల్డ్ ఈటీఎఫ్లు లేదా సావరిన్ బంగారు బాండ్లు స్కీమ్స్లో పెట్టుబడి పెట్టవచ్చు. ద్రవ్యోల్బణం నుంచి రక్షించుకోవడానికి బంగారంపై పెట్టుబడి అద్భుతమైన మార్గంగా ఉంటుంది. గోల్డ్ ఈటీఎఫ్లు, బాండ్లలో నిల్వకు ఇబ్బంది ఉండదని నిపుణులు చెబుతున్నారు.

## లిస్ట్లో 2023 ప్రపంచ కప్ ఫైనల్ అంపైర్




ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 చివరి మ్యాచ్ భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య జరగనుంది. టోర్నమెంట్లో ఇప్పటివరకు రెండు జట్లు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాయి. భారత జట్టు అజేయంగా నిలిచింది. ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. అయితే, న్యూజిలాండ్ గురించి మాట్లాడుకుంటే, ఒకే ఒక్క మ్యాచ్లో ఓడిపోయింది. అతను భారతదేశంపై ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. అయితే, ఇది ఉన్నప్పటికీ, కివీస్ జట్టు ఫైనల్స్కు చేరుకుంది.ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ మ్యాచ్ కోసం భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే మ్యాచ్ అధికారులను ఐసీసీ ఇప్పుడు ప్రకటించింది. దుబాయ్లో జరగనున్న ఈ మ్యాచ్కు పాల్ రైఫిల్, రిచర్డ్ ఇల్లింగ్వర్త్లకు ఫీల్డ్ అంపైరింగ్ బాధ్యతలను అప్పగించారు. జో విల్సన్ మూడవ అంపైర్గా ఉంటారు. శ్రీలంకకు చెందిన కుమార్ ధర్మసేన నాల్గవ అంపైర్గా నియమితులయ్యారు. రంజన్ మదుగలే మ్యాచ్ రిఫరీగా ఉంటారు.ప్రపంచ కప్ ఫైనల్ 2023కు రిచర్డ్ ఇల్లింగ్వర్త్ కూడా అంపైర్గా వ్యవహరించాడు. పాల్ రైఫిల్ గురించి మాట్లాడుకుంటే, లాహోర్లో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ మధ్య జరిగిన సెమీ-ఫైనల్ మ్యాచ్లో ఆయన ఆన్-ఫీల్డ్ అంపైర్ కూడా. దుబాయ్లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్కు రిచర్డ్ ఇల్లింగ్వర్త్ అంపైరింగ్గా వ్యవహరించారు.రిచర్డ్ ఇల్లింగ్వర్త్కు చాలా అనుభవం ఉంది. అతను 2023 ప్రపంచ కప్ ఫైనల్కు అంపైర్గా కూడా పనిచేశాడు. 2024 ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్కు కూడా అంపైర్గా బాధ్యతలు స్వీకరించాడు. అతను నాలుగు సార్లు ఐసీసీ అంపైర్ ఆఫ్ ది ఇయర్గా ఎంపికయ్యాడు.భారత జట్టు ఆస్ట్రేలియాను ఓడించి ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్కు చేరుకుంది. కాగా, న్యూజిలాండ్ దక్షిణాఫ్రికాను ఓడించింది. ఇప్పుడు ఈ రెండు జట్లు టోర్నమెంట్లో రెండోసారి తలపడనున్నాయి. అంతకుముందు, దుబాయ్లో లీగ్ దశలో భారత్, న్యూజిలాండ్ తలపడినప్పుడు. భారత జట్టు 44 పరుగుల తేడాతో గెలిచింది. అయితే, అప్పటికి రెండు జట్లు సెమీ-ఫైనల్కు చేరుకున్నాయి. ఆ మ్యాచ్ కేవలం లాంఛనప్రాయం మాత్రమే. ఇప్పుడు రెండు జట్లు ఫైనల్లో తలపడతాయి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..